విషయము నంబరు:34.

8.క.నం.4397/.., ...,

విషయము:- మధురవాడలో గల సర్వే నం.359, లో సెంట్రల్ ఎక్సైజు మరియు ఇతర సెంట్రల్ ప్రభుత్వ ఉద్యోగుల కోపరేటివ్ హౌసు బిల్డింగు సొసైటీవారి లేఅవుటు ఆమోదము గురించి.

------

మధురవాడ గ్రామ పంచాయితీ సర్పంచ్, సెంట్రల్ ఎక్సైజు మరియు ఇతర సెంట్రల్ ప్రభుత్వ ఉద్యోగుల కోపరేటివ్ హౌసు బిల్డింగు సొసైటీవారి సర్వే నం.359లో గల భూమికి లేఅవుటు ఆమోదము కొరకు జూన్ 84లో పంపియున్నారు.

పై సొసైటీవారి లేఅవుటు స్థలమునకు సమీపించు మార్గము లేనందున, ప్లానును తిరస్కరించడమైనది. సర్వే నం.359లో గల భూములు డి ఫామ్ పట్టా కింద యిచ్చినవి. పై సర్వే నం.లో గల భూములు వ్యవసాయము చేసుకొనుటకై రాజకీయ బాధితులకు ఇవ్వడమైనది.

పై సొసైటీవారు ఎన్.ఓ.సి. మరియు లేఅవుటు ఆమోదము కొరకు హైకోర్టులో రిట్‌పిటిషను నం.12901/86లో దాఖలు చేసిరి. హైకోర్టువారి రిట్ పిటిషను నం.12901/86, తే 23-3-87దీలో పై సొసైటీవారి లేఅవుటును ఆమోదముతెలుప వలెనని ఉత్తర్వు జారీ చేసి యున్నారు.

పై సొసైటీవారు సర్వే నం.359లో గల 10.00 ఎకరముల భూమికి లేఅవుటు ఆమోదమునకు దరఖాస్తు చేసి యున్నారు. కాని హైకోర్టు వారు సర్వే నం.359 మరియు 360లో గల 18.00 ఎకరములకును లేఅవుటు ఆమోదము చేయవలెనని ఉత్తర్వు జారీ చేసి యున్నారు. పై సొసైటీవారు సర్వే నం.359 మరియు 360 లో గల భూములు అర్బన్ ఏగ్లోమిరేషనులో లేవు అని తెలుపు జిరాక్సు కాపీని యు.ఎల్.సి. ఆఫీసునుండి తెచ్చి యున్నారు.

ఈ లేఅవుటు ప్లానును పరిశీలించడమైనది. పై లేఅవుటు స్థలమునకు వెళ్ళుటకు 30 అడుగుల రోడ్డును భూమిపై చూపడమైనది. కాని భూమిపై వేయలేదు. పైన తెలియపరచిన రోడ్డును మరియు ఇతరములైన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధియూ, బాక్ ప్లాను విడుదల చేసిన పిమ్మట, పై సొసైటీవారు తగు చర్య తీసుకొనవలసి యుండును. పై సొసైటీవారు డవలప్‌మెంటు చార్జీస్ చెల్లించ లేదు.

ప్రతిపాదిత లేఅవుటు తయారు చేయడమైనది. ఈ లేఅవుటులోని ముఖ్యాంశములు ఈ దిగువ పేర్కొనబడినవి.

| | | |
|---|---|---|
| లేఅవుటు విస్తీర్ణము | | ఎ. 10.00 |
| ప్లాటెడ్ విస్తీర్ణము | ఎ. 6.02 | 60.20 శాతము |
| రోడ్లు విస్తీర్ణము | ఎ. 2.77 | 27.70 " |
| ఖాళీ స్థలములు | ఎ. 1.21 | 12.10 " |
| | ఎ.10.00 | 100.00 శాతము |

.../ 2వ పేజీ.

-60-

: 2 :

| ప్లాటు సైజులు | ప్లాట్ల సంఖ్య |
| --- | --- |
| 45' ఇంటు 60' | 98 |

పై విషయమును, ప్రతిపాదిత లేఅవుటును సాధారణమైన షరతులకు లోబడి, నగరాభివృద్ధి సంస్థ ముందు ఆమోదమునకై ఉంచడమైనది.

- - - - - -

34

34 మార్గదర్శక సూత్రములు పరిధిలో యున్న యెడల లేఅవుట్‌ను ఆమోదించవలసినదిగా ఉపాధ్యక్షుల వారిని నియామకము చేయుచూ తీర్మానించడమైనది.

(signature)

అధ్యక్షులు